Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018


# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 120 పేజీలు 8 వెల : 5 ఆదివారం 26 అక్టోబర్ 2025



వైన్ షాపుల డ్రాకు హైకోర్టు
## గ్రీన్ సిగ్నల్



## బంగాళాఖాతంలో కొనసాగుతున్న

# వాయుగుండం

**రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం**

**తెలంగాణలోని ప్రాంతాలకు కూడా వర్షప్రభావం**

**మంగళవారం నాటికి తీవ్ర తుపాన్‌గా మారే ప్రమాదం**

అమరావతి:ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతా నికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీ టర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర – వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం – కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్టంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

## దూసుకుని వస్తోన్న మొంథా' తుపాన్

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**

**ప్రాణ,ఆస్తినష్టం జరక్కుండా చర్యలు**

**అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్న పవన్ కళ్యాణ్**

2లో..

తుపాను హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో కాకినాడ వెళ్లి దగ్గరుండి సమీక్షిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో కాకినాడ వెళ్లవద్దని పవన్‌ను కోరారు అధికారులు. ఈ క్రమంలో తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు.



2లో..

## రాజకీయాల కోసం

**రాష్టాన్ని నాశనం చేసిన జగన్**

**వైకాపా అక్రమాలను బయటకు తీస్తున్నాం**

**స్థానిక ఎన్నికలు అజెండగా కృష్ణా నేతల భేటీ**

**మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరిక**

గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు చెప్పారు.



## ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన

**హైదరాబాద్ చేరుకున్న ఎపి సిఎం**

హైదరాబాద్: దుబాయ్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు.. పెట్టుబడులే లక్ష్యంగా మూడు రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో.. 25 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు.. గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులతోనూ సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ఉన్న వనరులు.. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు.. ఇలా అన్ని వివరించారు సీఎం చంద్రబాబు..
నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సిఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనేందుకు రావాల్సిందిగా అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు.. దుబాయ్‌లో తెలుగు ప్రజలతో నిర్వహించిన డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కీలక వ్యాఖ్యలు చేవారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది



2లో..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు.

**జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి**

**లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు**

**పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

# దూసుకుని వస్తోన్న మొంథా' తుపాన్



అమరావతి: 'మొంథా' తుపాను వస్తోందని.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదని స్పష్టం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో అధికారులు తక్షణం సన్నద్ధమవ్వాలని సూచించారు సీఎం చంద్రబాబు. అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇవాళ(శనివారం) జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు 'మొంథా' తుపానుపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మొంథా తుపానుపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. శనివారం టెలి, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్. తుపాను కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు ఎప్పటికప్పుడూ సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో కాకినాడ వెళ్లి దగ్గరుండి సమీక్షిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో కాకినాడ వెళ్లవద్దని పవన్‌ను కోరారు అధికారులు. ఈ క్రమంలో తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపైనా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అంచనాల దృష్ట్యా.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. తీర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను సహాయ కేంద్రాల్లో ఆహారం, ఔషధాలు, పాలు సమకూర్చుకోవాలని, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, రైతులు, ప్రజలకి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్:** తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరపు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా ప్రక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా



ప్రక్రియ

ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించ నున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా ప్రక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487

, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల



వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.

# చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

**హైదరాబాద్ సిటీసివల్ కోర్టు ఉత్తర్వులు జారీ**

**పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు**

హైదరాబాద్: అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఏఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ఠ దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా



వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

# 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

హైదరాబాద్: త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు మంత్రి సీతక్క.

'అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రెటరీ వరకు ఈరోజు కొలువులు ఉన్నాయంటే అదంతా ఇందిరాగాంధీ చలువే. అందుకే ప్రతి ఒక్క మహిళ ఇందిరా గాంధీకి రుణపడి ఉండాలి. మన రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తున్నాం. పౌష్టికాహారానికే అంగన్వాడీ కేంద్రాలను పరిమితం చేయకుండా.. ప్రాథమిక విద్యను సైతం చిన్నారులకు అందజేస్తున్నాం. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి. అంగన్వాడీ చిన్నారులకు 57 రకాల ఆట వస్తువులు, యూనిఫామ్‌లు ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. అందుకే ప్రతి ఒక్క సూపర్‌వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలి' అని సూచించారు మంత్రి సీతక్క. 'ఒక్కో సూపర్‌వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే. నియామక పత్రాలు అందుకొని ఈరోజు నుంచి మీరు మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్నారు. మీ ఉద్యోగ బాధ్యతల్లో ఇది ప్రాథమిక దశ... ఎలాంటి తప్పటడుగులు వేయొద్దు. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్‌వైజర్లు కీలక పాత్ర పోషించాలి. మెరుగైన, బలమైన తెలంగాణ నిర్మాణంలో మీరంతా

భాగస్వాములు కావాలి. అంగన్వాడీ చిన్నారులపై కేవలం సానుభూతి ఉంటే సరిపోదు. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

**విజయవాడ:** వైకాపా పాలనలో జరిగిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జగన్ మోహన్‌రెడ్డికి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖలో గూగుల్ ఏర్పాటును కూడా తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారు పాలన చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగింది. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా



నేతలతో సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలని కూటమి నేతలు నిర్ణయించారు.

ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు చెప్పారు. జగన్‌కు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని.. పనికి రాని బ్రాండ్‌లు అమ్మిన ఘనత జగన్ దే అంటూ దుయ్యబట్టారు. ఏపీ సురక్ష యాప్‌ను ఇప్పటి వరకు రెండున్నర లక్షల మంది వాడుతున్నారని తెలిపారు. ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. తిరువూరు ఘటనపై స్పందిస్తూ.. కుటుంబంలో చిన్నచిన్న గొడవలు రావడం సహజమన్నారు. అయినా ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చూస్తున్నారని తెలిపారు. ఈరోజు జిల్లా అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నిన్న కర్నూలులో జరిగిన బస్సు దుర్ఘటన చాలా దురదృష్టకరమని మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం



నిజామాబాద్: గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷రిళిదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

ఉత్తేజిత దినపత్రిక



# అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 25.**

టీటీడీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేది నుండి నవంబర్ 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా జరుగనుంది.అక్టోబర్ 30, 31వ తేదీలలో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు భజన మండళ్లతో నామ సంకీర్తన, సామూహిక భజన, ధార్మిక సందేశాలు, మహనీయులు మానవాళికి అందించిన ఉపదేశాలు



తెలియజేస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. నవంబర్ 1న ఉదయం 8.30 గంటలకు సామూహిక నామ సంకీర్తన, ఉదయం 9.30 గంటల నుండి స్వామిజీలు ధార్మిక సందేశం ఇవ్వనున్నారు.అక్టోబర్ 31వ తేదీ ఉదయం 4.30 గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చే భజన మండలి సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ సప్తగిరీశుని చేరుకుంటారు.పూర్వం ఎందరో మహర్షులు, రాజర్షులు శ్రీ పురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని ఎక్కి అధిరోహించి ధన్యులయ్యారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే ఉన్నతాశయంతో మెట్లోత్సవ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు చేపట్టింది.

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని అగ్రికల్చర్ ఏ డి ఏ, ఏ ఓ కు వినతి పత్రం :

:సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 25 :**

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఏ.డి.ఏ గిరీష్. ఏఏవో. షేక్షావలి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎంపీ .ఎమ్మెల్యే . మొక్కజొన్న రైతుల ధాన్యం మద్దతు ధర పైన స్పందించండి. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ డిమాండ్. అనంతరం సిపిఐఎంఎల్ లిబరేషన్ కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. రైతులు ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాలో వి స్తారంగా మొక్కజొన్న పంటను సాగు చేశారని విత్తనాలు ఎరువులు కూలీల రేట్లు ధరలు పెరిగాయని దీనికి తోడు ప్రైవేటు అప్పులు అధిక వడ్డీలకు తీసుకువచ్చి పంటలు సాగు చేశారని అయితే పంట కోసే దశలో అధిక వర్షాలు పడడం వలన రైతులు ధాన్యం ఆరబోసుకునే పరిస్థితి కూడా లేదన్నారు ఆరబోసిన ధాన్యం వర్షంలో తడిసి ముద్దాయి మొలకలు ఎత్తడం జరిగింది. మరోపక్క ప్రభుత్వము 2400 రూపాయలు మద్దతు ధర.ప్రకటించిందని అయితే వ్యాపారస్తులు.దళారులు కుమ్మక్కై 1700 .1800 లోపే కొనుగోలు చేస్తున్నారని దీనివలన రైతు క్వింటాలకు 5%శీశీ% .600 రూపాయల నష్టం జరుగుతుందని. తక్షణమే రాష్ట్ర



ప్రభుత్వం మార్కెట్ యార్డుల్లో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల కేంద్రాల్లో సొసైటీలు ఐకెపిల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇప్పటికే పంట కోత 40 శాతం పంట కోతకోశారని పంట అమ్మినటువంటి రైతులు నష్టపోవడం జరుగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకోవడానికి నష్టపరిహారం ఎకరాకు. 50వేల రూపాయలు నష్టపోరాటం ఇవ్వాలని తక్షణమే రైతులకు జొన్నల ఆరబోసుకోవడానికి సబ్సిడీపై తార్పాలిన్ పట్టాలుమంజూరు చేయాలని తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు. మేకల శేఖర్. కార్మిక సంఘం నాయకులు. స్వామన్న .టీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల విభజనకు సహకరించండి.

నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 25.**



167 తిరుపతి నియోజకవర్గ పరిధిలో 1200 కంటే ఎక్కువ ఓట్లు కలిగిన కేంద్రాలను విభజించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతిపాదనలను పరిశీలించిన కమిషనర్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తెలిపారు. 274 పోలింగ్ కేంద్రాల్లో 14 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు చేయనున్నామని తెలిపారు. నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాల పేరు మార్పు చేయనున్నామని తెలిపారు. మొత్తం 274 పోలింగ్ కేంద్రాల్లో 89 పోలింగ్ కేంద్రాల్లో 1200కు మించి ఓటర్లు ఉన్నందున ఆ ఓట్లను విభజించి 84 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో డిలీషన్ మరియు కలపడం వంటివి ఏమి లేవని తెలిపారు. వీటన్నింటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సమ్మతం తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా చిన్నటేకూర్ గ్రామం సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు అక్టోబర్ 25 శనివారం నాడు బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్... దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం ఇంచార్జి గురురాజ్ దేశాయ్ గారు ఈ దుర్గటన మీద స్పందిస్తూ బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసిందని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు..
ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి తక్షణ వైద్యం మరియు అవసరమైన సహాయం త్వరితగతిన క్షతగాత్రులకు అందించాలని జిల్ల యంత్రాంగాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియచేశారు.
ఈ దుర్గటన కారణంగా తీవ్రంగా ఖండిస్తూ గతంలో కొద్దిరోజుల క్రితం కర్నూలు మరియు ఎమ్మిగనూరు రహదారి మధ్యలో ప్రయాణిస్తున్న శ్రీనివాస ట్రావెల్స్ బస్ కూడ సుమారుగా 40 మంది ప్రయాణీకులతో వెళ్తుండగా అధికవేగం కారణంగా బోల్తా పడిందని అలాగె ఈ రొజు కూడ ఇంత భాదాకరమైన దుర్ఘటన జరగడం చూస్తుంటే ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణీకుల భద్రతను దృష్టిలొ పెట్టకుండా భాధ్యతలేకుండా ధనార్జనే ధ్యేయంగా ట్రావెల్స్ నడుపుచున్నారని, కాబట్టి ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కాకుండగా ప్రైవట్ ట్రావెల్స్ వారిని ఎంతటివారైనా వదలకుండా వారిమీద కఠిన చర్యలు తీసుకుని ప్రయాణీకుల ప్రాణాలను కాపాడాలని జిల్లాయంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.
అలాగే అంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్తానం కూడా ఇలాంటి దుర్ఘటనలు బవిష్యత్తులో సంభవించకుండా సుమోటాగా కేసును తీసుకుని ప్రైవేట్ ట్రావల్స్ యాజమాన్యానికి కఠిన శిక్ష విధించేలా తీర్పులు ఇవ్వాలని కోరారు.

# శ్రీ కోన వెంకటేశ్వరుడికి ప్రత్యేక అభిషేక పూజలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 25**



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతిగా పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని భక్తులు తెలిపారు.నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ.




చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు.
జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు : అక్టోబర్ 25.**

జూపాడు బంగ్లా మండలం తర్తూరు గ్రామంలో గ్రామ కంఠం స్థలం కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన స్వలాభం కోసం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడు. సర్వే నెంబర్ 197లో కర్రేమ్మ గుడి ఎదురుగా విలువైన గ్రామ కంఠం స్థలం ఉంది. ఈ స్థలం పై కొందరి కన్నుపడింది. గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఆ స్థలంలో ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు సేవా మిత్ర కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. గ్రామస్తులు వ్యతిరేకించారు. అక్రమ నిర్మాణం పనులను అడ్డుకున్నారు. ఈ విషయం గురించి తహసీల్దార్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన వారు స్పందించలేదు.పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో లు వచ్చి స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తహసీల్దార్ కనీసం గ్రామానికి వచ్చి స్థలాన్ని పరిశీలించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న వ్యక్తి పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని గ్రామస్తులు పిజిఆర్ లో జిల్లా ఎస్పీ కి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో అనుమతిలేకుండా ఎలాంటి నిర్మాణం చేపట్టవద్దని నందికొట్కూరు సీఐ సుబ్రహ్మణ్యం అక్రమణదారుని ఆదేశించారని గ్రామస్తులు తెలిపారు. ఆక్రమణ చేసిన వ్యక్తి దగ్గర స్థలానికి సంబందించిన ఎలాంటి దస్త్రాలు లేకపోయినా దౌర్జన్యంగా ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ అధికారుల ఆదేశాలను దిక్కరించి అక్కడ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం దుమారం రేపుతుంది.అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమ్మిగనూరు పట్టణం పాలస్టోర్ వద్ద కొన్ని డబ్బా అంగళ్లు వేసుకొని పేదలు జీవించేవారు.

ఈ డబ్బా అంగళ్ళ వెనక కొంత ఖాళీ స్థలం ఉందని నాయకుల దృష్టిలో పడింది. వెంటనే ప్రస్తుతం ఉన్న డబ్బా అంగళ్లు రోడ్డును ఇరుకు చేశాయని వాటిని నాయకుడి అనుచరుల కోర్కె మేరకు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఖాళీ చేయించారు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు రోడ్డు విశాలమైందని ప్రజలు సంతోషించారు. తీసివేసిన డబ్బా అంగళ్లకు ఎక్కడో మరోచోట స్థలం చూపించారు. ఇదంతా పైకి మంచిగా కనిపించినా దాదాపు 40 లక్షలు చేతులు మారాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. డబ్బా అంగళ్లు ఖాళీ చేయించిన వెంబడే డబ్బా అంగళ్ళ వెనక ఉన్న స్థలంలో నాయకులకు అనుకూలంగా ఉండేవారితో డబ్బా అంగళ్ళు నిర్మించారు. ఉన్న వారిని పొమ్మంటే పోవాలి.... వారికి నచ్చిన వారు రావాలి అనే అవినీతి ధోరణిలో ఇదంతా జరిగింది. ఇందుకు మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి సహకరించారు. మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి పై జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై రక్షణం చర్యలు తీసుకోవాలి. డబ్బా అంగళ్ళ నుండి పెద్ద వ్యాపారుల వరకు లోలోన నాయకులు నిర్ణయించిన అవినీతి టాక్సీ చెల్లించడం జరుగుతూ ఉంది. ఇందుకోసం ఎమ్మిగనూరులో ఒక “కాలకేయ బ్యాచ్” పనిచేస్తోంది. ప్రతి వ్యాపారంలోనూ ఉన్న లొసుగులు, లాభాలు లెక్కించి “కాలకేయ టాక్స్” వసూలు చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణ వ్యాపారులలో నిశ్శబ్ద భయం అలుముకుంది. కొత్తిమీర కట్ట.. కోడిగుడ్లు వ్యాపారాల నుండి వ్యవసాయ శ్రీమి సంహారక వ్యాపారుల వరకు పరిశ్రమల కొరకు ఈ “కాలకేయ టాక్స్” కట్టడం తప్పడంలేదని వ్యాపార వర్గాలు, ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్ కి డబ్బాలు తొలగించే అధికారం వుందే గాని అనధికారికంగా రోడ్డు పక్కన కొత్త డబ్బా అంగళ్ళ అక్రమ నిర్మాణాలకు అనుమతించే అధికారం ఆయనకు లేదు. నాయకుల కోర్కె మేరకు మున్సిపల్ కమిషనర్ ఇటువంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడడం దారుణం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రక్షణం చర్యలు తీసుకొని కొత్త డబ్బా అంగళ్లను తొలగించాలి. ఈ విషయంలో జరిగిన డబ్బు లావాదేవీల పై విచారణ చేయించాలి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

# రాష్ట్రస్థాయి పోటీల్లో మూడు బంగారు పథకాలు సాధించిన ఎమ్మిగనూరు క్రీడాకారుడు



మెరికల్లాంటి క్రీడాకారుడు దొరికాడు : ప్రసాద్, కాలేజ్ ప్రిన్సిపాల్


**ఎమ్మిగనూరు ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 25**

: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు అంటూ పట్టణానికి చెందిన జూనియర్ కళాశాల ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి బోయ నర్సింహులు ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో 800, 1500, 4ఐ400 రిలే పరుగు పందెంలలో మూడు బంగారు పతకాలను సాధించి పరుగుల వీరుడు అని నిరూపించాడు. ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కలశాలలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో హాలహర్వి గ్రామానికి చెందిన ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి బోయ నర్సింహులు ను ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లుక్మాన్ లు అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పరుగు పోటీలో మెరికల్లాంటి ప్రతిభను కనబరచి మూడు బంగారు పతకాలు సాధించడమే కాకుండా నవంబర్ నెలలో హర్యాన రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారుడు నర్సింహులు మాట్లాడుతూ..నాకు వెన్నంటి ప్రోత్సహిస్తున్న కోచ్ ఎర్రకోట మల్లికార్జున కఠోర శ్రమ, ఆటలోని మెలుకువలను నేర్పించి నన్ను ఇంతవాణ్ణి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ లు రుక్మాన్, రంగస్వామి, ఎల్లప్ప, రాజశేఖర్, లక్ష్మన్న, రంగనాయక్, తల్లిదండ్రులు రాగయ్యా, జయమ్మ లు పాల్గొన్నారు.

# కార్తీక శుద్ధ నాగుల చవితినాగులచవితి

**ఉత్తేజిత(శ్రీశైలం ప్రతినిధి)**





అక్టోబర్ 25వ తేదీననాగులచవితిని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా, మరికొన్ని చోట్ల కార్తీకమాసంలో ఆచరిస్తున్నారు.ఈ కారణంగా కార్తీక శుద్ధ చవితి అయిన ఈ పలువురు భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు. ఈ రోజు వేకువజాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరుకొని పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పలురకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకించారు. తరువాత నువ్వులపిండి, చలిమిడి, వడపప్పులను నివేదించారు.కాగామన సంస్కృతిలో నాగసంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. అదేవిధంగా శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగశిల్పాలను దర్శించవచ్చు. ఈ నాగశిల్పాలలో తూర్పు ప్రాకారంపై గల ఆదిశేషుడు, దక్షిణవైపున గల నాగబంధశిల్పం ముఖ్యమైనవి.

# విద్యార్థులకు రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంఈఓ లు సోమశేఖర్,అబ్రహం,లు అన్నారు.శనివారం పట్టణంలోనీ మండల విద్యాశాఖ కార్యాలయంలో నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో రాజ్యాంగంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని ఎంఈఓ లు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక

# గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయండి- ఎంపీపీ

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి:**




బేతంచేర్ల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మండల అధికారులు కృషి చేయాలని ఎంపీపీ ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,అన్నారు.

శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీడీవో ఫజల్ రహిమాన్, జడ్పిటిసి శివలక్ష్మి,ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలోడ్రైనేజీ కాలువలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలాగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల స్థాయి అధికారులు మూడు నెలలలో చేసిన అభివృద్ధి పనులను వారు వివరించారు. కోఆప్షన్ సభ్యుడు రహమతుల్లా మాట్లాడుతూ ప్రదేశిక సభ్యులకు సంవత్సరం నుండి ఇంతవరకు జీతాలు ఇంతవరకు ఇవ్వలేదని వాటిని మాకు త్వరగా ఇచ్చేలాగా చూడాలన్నారు. ఈ సమావేశానికి కొంతమంది అధికారులు రాకపోవడంతో ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎవరిని అడిగి పరిష్కరించుకోవాలన్నారు. వారినీ పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ఆమోద దినోత్సవం పై వ్యాసరచన పోటీలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

ఈనెల 26వ తేదీన జరిగే రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు భారత రాజ్యాంగం-ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలను మండల విద్యాశాఖ అధికారి ఆదాం భాష శనివారం తనిఖీ చేశారు. వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణితులైన విద్యార్థులకు ఈనెల 26వ తేదీన రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేస్తామని ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి తెలిపారు. అనంతరం ఎంఈఓ ఆదాం భాష పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమీపిస్తున్న వేళ సిలబస్ను త్వరగా పూర్తిచేయాలని, అలాగే విద్యార్థులకు ఉన్న సందేహాలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడే నివృత్తి చేయాలని, అలాగే పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# ప్రజా ఆరోగ్య రక్షణకై వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ ??

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






గోనెగండ్ల అక్టోబర్ 25 శనివారం గోనెగండ్ల మండలం: ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు, గోనెగండ్ల మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కె.వి. కృష్ణరెడ్డి గారి ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల పార్టీ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన జరగనున్న ప్రజా ఉద్యమ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతికి అప్పగించడం ప్రజా ఆరోగ్యానికి ప్రమాదకరమని, ఇది పేద విద్యార్థుల భవిష్యత్తుపై నేరుగా దాడి చేయడమేనని తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను ప్రారంభించి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటు ప్రయోజనాల కోసం విక్రయించే కుట్రలో నిమగ్నమైందని విమర్శించారు. 4,800 కోట్లతో నిర్మించిన పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటులకు అప్పగించడం ప్రజా వ్యతిరేక నిర్ణయం అని పేర్కొన్నారు. ప్రజా సంపదను, ప్రజా ఆరోగ్యాన్ని వ్యాపార వస్తువులుగా మార్చే ఈ నిర్ణయాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు.

వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కొనసాగుతోందని, ఎమ్మిగనూరులో 60 వేల సంతకాల సేకరణ లక్ష్యంగా కార్యాచరణ జరుగుతోందని తెలిపారు. ఈనెల 28న ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలో శ్రీమతి బుద్దా రేణుక గారి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్, కార్యాలయం మెమోరాండం సమర్పించనున్నట్లు తెలిపారు. “ప్రజా ఆరోగ్యాన్ని విక్రయించే ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కు తీసుకునే వరకు వైయస్ఆర్ సీపీ పోరాటం ఆగదు” అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల నాయకులు ఇమ్రాన్, చికెన్ రాజా, అల్లబకాష్, నాగిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, మన్సూర్, జైపాల్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బజారి, బందే నవాజ్, పెద్దయ్య, బసప్ప, గంగాధర్, శ్రీనివాసులు, నదిముల్లా, వాసు, కాజా పటేల్, వీరేష్ నాయకులు మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామిని దర్శించుకున్న కర్నూలు ఎంపీ

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిది :**



బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం శివరాలలో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ని కర్నూలు ఎంపీ నాగరాజు,దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఉప కమిషనర్,ఈవో రామాంజనేయులు వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు చిత్రపటం అందజేసి సత్కరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య







**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 25:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా వచ్చిన ఆర్థిక సహాయం నందికొట్కూరు పట్టణంలోని సాయిబాబా పేట, కురువపేట, సంగయ్య పేట, కుమ్మరి పేట, సూర్యానగర్, రామాలయం వీధి,విద్యా నగర్, ఏబీఎం పాలెం, గ్రామాలలో. కుమ్మరి రవణమ్మకు రూ 45,000/-లు,ఫతాన్ హుసైన్ బి కి రూ 1,10,000/-లు,.షేక్ హబీబ్ బాష కు రూ 95,366/-లు,.కుమ్మరి తిక్కన్న కు రూ 30,556/- లు,.వడగండ్ల వినీత కు రూ 24,000/- లు,.చిలుకూరి సునీత కు రూ 81,000/-లు,.బొల్లెద్దుల నీరజ కు రూ 63,006/- లు,.షేక్ కరీముల్లా బేగ్ కు రూ 89,761/- లు,.కురువ వరాలమ్మా కు రూ 1,72,147/-లు %ఎ%ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య , సీనియర్ నాయకులు కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం కడియం వెంకటేశ్వర్లు,కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి,సొసైటీ చైర్మన్ మూర్తుజావాలి, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి, మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, కౌన్సిలర్ జాకీర్, శివశంకరయ్య, వేణుగోపాల్, శ్రీకాంత్ గౌడ్,ఎరుకలి సురేంద్ర,లింగమయ్య, భరత్, కళాకార్, కౌన్సిలర్ చిన్న రాజు, నిమ్మకాయల మోహన్, నిమ్మకాయల రాజు, కుమార్, బ్రహ్మం, ఫైజుల్లా, మట్ట, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



అక్టోబర్ 25 అల్పపీడన ప్రభావం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సి.బెళగల్ మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. సి.బెళగల్ మండల కేంద్రంలోని స్థానిక చెరువు నిండి అలుగు ద్వారా చెరువు నీరు పొంగి బయటకు పారుతుంది. సి.బెళగల్ చెరువు నిండడంతో సి.బెళగల్, కృష్ణ దొడ్డి, బురాన్ దొడ్డి, గొల్లల దొడ్డి గ్రామాలలోని బావులు, బోర్లలో నీటి జల పెరుగుతోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు 18.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అర్థగనాంక అధికారి ఆదినారాయణ తెలిపారు. తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులు:గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పొలాలలో పత్తి తీసే సమయంలో వర్షం రావడంతో పత్తి తడిసి, నల్లభారతోందని దీని ప్రభావంతో పత్తి రేటు తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు ఊట బావులు శుభ్రం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



అక్టోబర్ 25 సి.బెళగల్ గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు సర్పంచ్ పాండురంగన్న శనివారం బాలు బట్టల దుకాణం వెనక ఉన్న ఊట బావిని (మాలోల్ల బావి)శుభ్రం చేయించారు. బావిలోని వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు, ఇంజన్ ద్వారా బయటకు పంపించారు. ఈ బావి ద్వారా గ్రామంలోని ఎస్సి, బిసి కాలనీలోని ప్రజల త్రాగునీటి కష్టాలు తీరుతాయని సర్పంచ్ పాండురంగన్న తెలిపారు.

# చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు

**బీహార్ ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ**

పాట్నా:బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించ నివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఇదిలావుంటే కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే..

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో

ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

# హాస్టల్ సంక్షేమ అధికారులతో సమీక్ష

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 25:**



నందికొట్కూరు నియోజకవర్గంలోని అన్ని హాస్టల్ల సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య నిర్వహించి హాస్టల్ వార్డెన్ లతో విద్యార్థుల సంఖ్య పెంచాలి, మరియు విద్యార్థుల ఆరోగ్య క్షేమాలు చూసుకోవాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించి త్వరలో నియోజకవర్గ పరిధిలోని అన్ని సంక్షేమ హాస్టలను తనిఖీ చేస్తానని సంబంధిత అధికారులను హెచ్చరించారు.




# బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?



బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుముంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తాంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు.

అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణాలి స్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది.

అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది.

## మన మహిళల వద్ద 24 నుంచి 25వేల టన్నుల బంగారం

**నెటిజన్ పోస్ట్‌పై స్పందించిన ఆనంద్ మహింద్రా**

న్యూఢిల్లీ:కొన్ని రోజులుగా భారత్‌లో బంగారం వార్తలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారత ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే మక్కువ ఎక్కువ. వారివద్ద 24వేల నుంచి 25వేల టన్నుల బంగారం ఉందని, అది అమెరికా, జర్మనీ వంటి దేశాల వద్ద ఉన్న పుత్తడి కంటే ఎంతో ఎక్కువ అని ఓ నెటిజన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మంచి ఉద్దేశంతో పాటు ఆలోచింపజేసేలా ఉండే సందేశాలను ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. తాజాగా చిన్ననాటి అనుభవాన్ని నెటిజన్లతో పంచుకున్నారు. భారత ప్రజల ఐక్యతను ప్రతిబింబించిన సందర్భాన్ని వెల్లడించారు. ఓ నెటిజన్ వేసిన అంచనాకు సంబంధించి ఆనంద్ మహీంద్రా స్పందించారు. 'ఆకట్టుకునే గణాంకాలు' అంటూ బదులిచ్చిన ఆయన.. ఈ గణాంకాలు 60 ఏళ్ల క్రితం దేశ ప్రజల సాటిలేని దాతృత్వాన్ని గుర్తుచేస్తున్నాయి. 1962లో చైనాతో యుద్ధం నడుస్తోంది. అందుకు కావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిఫెన్స్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, దేశ రక్షణ చర్యల కోసం బంగారం, ఆభరణాలు విరాళంగా ఇవ్వాలని పౌరులను కోరింది. ఈనాటి ధరల ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన పుత్తడిని సేకరించారు. ఒక్క పంజాబ్ నుంచే 252 కిలోల బంగారం విరాళంగా అందిందట. అప్పుడు నా వయసు ఏడు సంవత్సరాలు. ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరుతూ కొన్ని ప్రభుత్వ ట్రక్కులు ముంబయి వీధుల్లో తిరుగుతున్నాయి. అప్పుడు నేను మా అమ్మతో కలిసి బయటే నిలబడి ఉన్నాను. ఆ పిలుపు విన్న నా తల్లి బంగారు గాజులు, హారాలను ఒక గుడ్డలో చుట్టి ట్రక్కులోని వాలంటీర్లకు అందించింది. ఎంతో నిశ్శబ్దంగా తనకు ఉన్నంతలో దాతృత్వాన్ని చాటుకుంది. ఆ దృశ్యం నా మనసులో అలా ముద్రించుకుపోయింది. ఆ స్థాయిలో స్వచ్ఛంద ఉదారతను చాటుకునే సందర్భం మరొకటి ఉంటుందా..? అని అప్పుడప్పుడు ఆశ్చర్యం వేస్తుంటుంది. దేశం ఎలాంటి పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యం విధానపరమైన చర్యలపై మాత్రమే గాకుండా ప్రజల సమష్టి సంకల్పంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకు ఇదొక ఉదాహరణ అని మహీంద్రా వెల్లడించారు. ఈ విరాళాలు దేశభక్తిని చాటుకున్న సందర్భం మాత్రమే కాదని దేశ ప్రజల ఐక్యత, విశ్వాసానికి చిహ్నమని రాసుకొచ్చారు. ఇటీవల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు పెంచుకుంటోంది. ఆ నిల్వల మొత్తం 880 మెట్రిక్ టన్నులు దాటేసింది. గత నెల 26వ తేదీ నాటికి ఈ బంగారం విలువ 95.02 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.36 లక్షల కోట్లు). ఆర్‌బీఐ వద్ద ఉన్న 700.24 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు ద్రవ్యంలో ఈ మొత్తం 13.5 శాతానికి సమానం. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.లక్ష పైనే ఉన్న సంగతి తెలిసిందే. అయితే భారతీయులు ప్రతి సందర్భం లోనూ ఇలా ఐక్యతను చాటుతూ తమవద్ద ఉన్న బంగారాన్ని దేశం కోసం ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

## భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

**కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు**

వాషింగ్టన్:భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

----

## నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతిపై ప్రశ్నించని మోడీ**

**మేము అధికారంలోకి వస్తే అవినీతిరహిత పాలన ఇస్తాం**

**మోడీ జంగల్ రాజ్ వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానం**



పాట్నా: నేరాల రేటులో భాజపా పాలిత రాష్ట్రాలే ముందువరుసలో ఉన్నాయని, అక్కడ వారు ఏం చేస్తున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. మహాగఠ్‌బంధన్ ఈ నిరుపయోగమైన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కూలదోస్తుందన్నారు. ఒక ఇంజిన్ అవినీతిమయమైందని, మరో ఇంజిన్ నేరపూరితమైందని దుయ్యబట్టారు. బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించిన సంగతి తెలిసిందే. దానిపై తాజాగా మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ స్పందించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే.. అవినీతి రహిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో మాట్లాడారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం పాల్పడిన 55 కుంభకోణాల గురించి ప్రధాని మోదీనే వెల్లడించారు. ఆ అవినీతిపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు..? మోసాలు జరుగుతున్నప్పుడు, ఎలాంటి చర్యలు లేనప్పుడు దానిని జంగల్ రాజ్ అంటారని ఎత్తి పొడిచారు. ఆర్జేడీ తేజస్వి వ్యాఖ్యల వేళ.. భాజపా స్పందించింది. ఆయన్ను అవినీతిపరుడని కేంద్ర మంత్రి నిత్యానంద్‌రాయ్ అభివర్ణించారు. అవినీతికి పర్యాయపదంగా మారిన వ్యక్తి దాని గురించి మాట్లాడుతుంటే షాకింగ్‌గా ఉంది. అపారమైన సంపదను కూడబెట్టుకున్న ఈ కుటుంబం వల్ల బిహార్ వెనక్కి వెళ్లిపోయిందని వ్యాఖ్యలు చేశారు. యాదవ్ కుటుంబసభ్యులు పలు కేసులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ విమర్శలు చేశారు.దీనికిముందు బిహార్ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారని ధ్వజమెత్తారు.

## ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

**ఐక్యరాజ్య సమితి పసనితీరు అందుకు తగ్గట్లుగా లేదు**

**భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్**



న్యూఢిల్లీ:ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానిం చారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు.

# నాగుల చవితి పర్వదినం

**పుట్టలో పాలు పోయడం ఆచారం**

:హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపుకోనున్నారు.
వ్యవసాయానికి దన్నుగా
పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో



అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట.
అందుకే ఈ పవిత్రమైన
నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు
తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈ రోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగదోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.

## అలాంటి వారిపై పీడీ యాక్ట్..

ఏపీ: ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా సహా ఎరువుల అక్రమ నిల్వ, సరఫరాకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఎరువులు లభ్యత, సరఫరాపై సమీక్ష నిర్వహించిన ఆయన.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మవద్దని కోరారు. అందుబాటులో యూరియా ఉందని.. కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు.

అక్రమంగా తరలించే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. ఎరువులు సరఫరా, పంపిణీపై ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్.. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్న నాదెండ్ల మనోహర్.. ఏలూరు జిల్లాలో యూరియా సరఫరా, నిల్వలపై వాస్తవాలు తెలుసుకునేందుకు సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. యూరియా విషయంలో వైసీపీ అబద్దాలు ప్రచారం చేస్తూ.. రైతుల గుండెల్లో అలజడి రేపేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతుల సమస్యను రాజకీయ కోణం నుంచి చూస్తూ విషప్రచారం చేస్తున్నారన్న నాదెండ్ల మనోహర్.. వైసీపీ నేతలకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే వైసీపీ ప్రభుత్వం హయాంలో కొన్న ధాన్యానికి ఎందుకు సొమ్ము చెల్లించలేదని ప్రశ్నించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారానికి రాగానే రైతులకు ధాన్యం బకాయిలను చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ లబ్ది కోసం వైసీపీ కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతాంగానికి భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకు 33,762 మెట్రిక్ టన్నులకు గాను 32,757 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ఉద్యాన పంటలైన పామాయి ల్, పత్తి మిర్చి రైతులు ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చా రు. ఖరీఫ్ సీజన్ తరహాలోనే ఉద్యాన పంట లకు కూడా సరైన సమయానికి ఎరువులు అందిస్తామ న్నారు. యూరియా పంపిణీ కోసం ఏలూరు జిల్లాలో 530 పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశామన్న నాదెండ్ల మనోహర్..అక్రమంగా ఎరువుల తరలింపు అడ్డుకునేందుకు 22చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

## ప్రేమ కోసం టవరెక్కాడు..



గుంటూరు: జిల్లా తెనాలి సమీపంలోని పాండురంగ పేటలో అశోక్ అనే యువకుడు సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. సోమవారం మద్యం మత్తులో సెల్‌టవర్ ఎక్కి అశోక్ హడావిడి చేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని నగుళ్ల గ్రామానికి చెందిన అశోక్.. కొన్నేళ్ల క్రితం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తెనాలి వచ్చి.. తాపీ పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిరపడ్డాడు. ఇదే ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ సోమవారం సెల్‌టవర్ ఎక్కాడు. తాను ప్రేమించిన అమ్మాయిని తీసుకొస్తేనే.. కిందికి దిగుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. స్థానికులు అతడికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. తాను ప్రేమించిన బాలికతో కనీసం ఫోన్లో అయినా మాట్లాడించాలని డిమాండ్ చేశాడు. ఈ లోపల స్థానికులు త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఎంత చెప్పినా వినలేదు. ఇంతలో ఓ పెద్దావిడ.. కిందికొస్తే అమ్మాయినిచ్చి పెళ్లిచేస్తానంటూ అశోక్‌ని నమ్మించింది. చివరికి మూడు గంటల హైడ్రామా అనంతరం అందరూ బతిమలాడడంతో అశోక్ కిందకి వచ్చాడు. ఆ తర్వాత బాలిక బంధువులు, స్థానికులు కలిసి అశోక్‌ని చితక్కొట్టారు. పోలీస్ కానిస్టేబుల్ ఎంత అడ్డుకున్నా స్థానికులు ఆగలేదు. మొత్తానికి అక్కడి నుంచి అశోక్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

## పలువురు ఐఏఎస్‌ల బదిలీ..

ఏపీ: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియమితులయ్యారు. టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ గతం లోనూ పనిచేశారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఉన్న శ్యామలరావును బదిలీ చేసిన ప్రభుత్వం.. ఆయన స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్‌ను టీటీడీ ఈవోగా మరోసారి నియమించింది. శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్ నియమితులయ్యారు. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. ఇక పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు నియమితులయ్యారు. కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను నియమించారు. రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌ను ప్రభుత్వం నియమించింది. మొత్తం 11 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. మరోవైపు ఐఏఎస్ అధికారుల బదిలీలపై ఏపీ ప్రభుత్వం గతకొన్ని రోజులుగా కసరత్తు జరిపింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు.. స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షించారు. మంచి పనితీరు కనబరిచిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బదిలీల నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ బదిలీలు చేపట్టింది. అప్పట్లో టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ ను నియమించింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల పాటు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ కొనసాగారు. ఆ తర్వాత బదిలీ కాగా.. ఇప్పుడు మరోసారి అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టనుండటం విశేషం.

## నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రొఫెసర్‌పై విద్యార్థి కత్తితో దాడి..

నూజివీడు: ఎంటెక్ చదువుతున్న విద్యార్థి వినయ్ ఇవాళ పరీక్షకు హాజరయ్యారు. అయితే సదరు విద్యార్థి ల్యాబ్‌కు సరిగా రావడం లేదని ప్రొఫెసర్ గోపాలరాజు ప్రశ్నించారు.. ఆ విద్యార్థిని పరీక్షకు అనుమతించకపో వడంతో.. ఆ కోపంలో విద్యార్థి ప్రొఫెసర్‌పై కత్తితో దాడి చేశాడు.. అనంతరం హాస్టల్‌లోకి పారిపోయాడు.



వెంటనే సిబ్బంది, విద్యార్థులు ప్రొఫెసర్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఎంటెక్ డిపార్ట్‌మెంట్ ఇంఛార్జ్‌గా ఉన్నారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు. ప్రొఫెసర్‌పై దాడి చేసిన విద్యార్థిని వెంటనే పట్టుకున్నారు.. అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాలరాజుపై విద్యార్థి కత్తితో దాడి ఘటనతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఉద్రిక్తంగా మారింది.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు గేట్-2026 పరీక్ష గురించి అవగాహన కల్పించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో ఒక సెమినార్ నిర్వహించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్ ఎగ్జామ్ సెల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీకి చెందిన మణిమోహన్ త్రినాథ్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. గేట్ పరీక్ష యొక్క ప్రాముఖ్యతను, దాని ద్వారా కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

గేట్ పరీక్ష నిర్మాణం, సిలబస్ గురించి మణిమోహన్ త్రినాథ్ విద్యార్థులకు తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి గొప్ప సంస్థల్లో చదవడానికి, ప్రభుత్వ ఉద్యోగాలకు గేట్ స్కోర్ చాలా ముఖ్యమని ఆయన అన్నారు. గేట్ పరీక్షకు ఎలా సిద్ధం కావాలో కూడా ఆయన వివరించారు. గేట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఒక మాక్ పరీక్షను నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు తమ సన్నద్ధత స్థాయిని తెలుసుకోవచ్చు. అంటే, తాము ఎంతవరకు సిద్ధంగా ఉన్నామో తెలుసు కోవడానికి ఇది ఉపయోగపడుతుంది అంటున్నారు.

## వైఎస్సార్ మనవడి పొలిటికల్ ఎంట్రీ..

ఏపీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?.. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారా?..ఇంటి దగ్గర అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్న తర్వాతే రాజారెడ్డి కర్నూలు ఉల్లి మార్కెట్‌కు వచ్చారనే చర్చ జరుగుతోంది. షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఖాయమంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. వైఎస్ రాజారెడ్డి తల్లి షర్మిలతో కలిసి అమ్మమ్మ విజయమ్మ దగ్గరకు వెళ్లారు. అమ్మమ్మ ఆశీర్వాదం తీసుకుని కర్నూలు పర్యటనకు బయల్దేరినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రాజారెడ్డి, షర్మిలలు వైఎస్ విజయమ్మను కలిసి బయటకు వచ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. విజయమ్మ బయటకు వచ్చి మరీ షర్మిల, రాజారెడ్డికి వీడ్కోలు పలికి వెళ్లారు. షర్మిల తల్లి విజయమ్మను హత్తుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో రాజకీయ అరంగ్రేటం చేయనున్నట్లు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీపై షర్మిల స్పందించారు.. కర్నూలు మార్కెట్‌లో పర్యటించిన సమయంలో అవసరమైనప్పుడు తన కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని క్లారిటీ ఇచ్చారు.

వైఎస్ షర్మిల ఇవాళ కొత్త బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చారు. అక్కడ రైతుల్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లి రైతుల పంటకు మద్దతు ధర ప్రకటించే వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. క్వింటా ఉల్లిగడ్డకు రూ.600 కూడా ధర లేదన్నారు షర్మిల. గతేడాది క్వింటా ఉల్లి రూ.4500 ఉందన్నారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రూ.1200కు కొంటున్నామని చెబుతోందని.. కానీ రైతులు ఎందుకు రూ.600కే అమ్ముకుంటున్నారో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రైతు దగ్గర కూడా రూ.1200కు కొనడం లేదని.. ప్రభుత్వం క్వింటా ఉల్లిని రూ.2400కు కొనాలన్నారు. ప్రభుత్వం కొంటున్నామని చెబుతున్న ధరలకు, రైతులు అమ్ముతున్న ధరలకు తేడా ఉందన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఇద్దరు రైతులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు.



## తీరనున్న ట్రాఫిక్ కష్టాలు.. అక్కడ అండర్‌పాస్ నిర్మాణం..

విశాఖ: రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన విషయంలో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కేంద్ర సహకారంతో ఓ వైపు జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తూనే.. రాష్ట్ర రహదారుల అభివృద్ధి మీద కూడా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే విశాఖవాసుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖలోని ఎన్ఏడీ నుంచి ఎయిర్‌పోర్టు మార్గంలో కొత్తగా అండర్‌పాస్ నిర్మించనున్నారు. 12.5 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ అండర్ పాస్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

వీఎంఆర్డీఏ ఈ అండర్‌పాస్ నిర్మాణం చేపడుతోంది. ఎన్ఏడీ - ఎయిర్‌పోర్టు కారిడార్ వెంట ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. 14 మీటర్ల వెడల్పు, 30 మీటర్ల పొడవు, 5.5 మీటర్ల ఎత్తుతో ఈ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తి అయితే భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు. కాకానినగర్, నావల్ ఆర్మ్స్ డిపో రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉండదని.. ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని చెప్తున్నారు. ఈ అండర్‌పాస్‌కు రెండు వైపులా సర్వీస్ రోడ్లు, ఫుట్ పాత్ కూడా నిర్మించనున్నారు. శంకుస్థాపన సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గణబాబు.. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ఈ చుట్టుపక్కల ప్రాంతాలవాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయన్నారు. అలాగే అనుసంధానం కూడా మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత మెట్రో రైల్ ప్రాజెక్టు రూట్‌కు అనుగుణంగా అండర్‌పాస్ డిజైన్ ఉందని ఎమ్మెల్యే వివరించారు. జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా అండర్ పాస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో వీఎంఆర్డీఏ నిధులతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు దీనికి సమీపంలో చేపట్టిన రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్.. ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. ఈ జిల్లాల్లో భారీ వానలు..



ఏపీ: వాసులకు ముఖ్య గమనిక.. రాష్ట్రంలో మంగళవారం భారీ వర్షాలు కురవనున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పొలాల్లో పనిచేసే కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌వాసులకు అలర్ట్.. రాష్ట్రంలో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షం కురిసే సమయంలో చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి అత్యధికంగా విశాఖ జిల్లా పెందుర్తిలో 80.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68 మిమీ, గంధవరంలో 61.5 మిమీ, శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో 55మిమీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

మరోవైపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్తోంది. ముఖ్యంగా పిడుగులతో పాటు వానలు పడే సమయంలో బయట పనులు, కార్యక్రమాలు ఆపుకోవటం మంచిదని సూచిస్తోంది. అలాగే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే వ్యక్తులు, గొర్రెలు, పశు వుల కాపరులు తమకు సమీపంలోని సురక్షితమైన భవనాలలోకి వెళ్లాలని సూచిస్తోంది. పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఒకవేళ ఇంట్లో ఉంటే తలుపులు మూసివేయాలని.. ఉరుముల శబ్దం ఆగిన 30 నిమిషాల తర్వాత వరకూ ఇంట్లోనే ఉండాలని సూచించింది. పిడుగులతో కూడిన వానలు పడుతుంటే చెరువులు, చెట్లు, టవర్ల కింద నిలబడరాదని సూచించింది. ఎలక్ట్రికల్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వాహనాలు, ఛార్జర్లు, ఫోన్లు వంటివి ఉపయోగించకపోవటం ఉత్తమమని సూచించింది. అలాగే పాడుబడిన భవనాలు, పొంగిపొర్లే వాగులు, కల్వర్టుల సమీపంలోకి వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## 10 రోజుల్లో రాష్ట్రానికి 23,592 మెట్రిక్ టన్నుల యూరియా.!

ఏపీ: తెలుగు రాష్ట్రాల రైతులను ఇప్పుడు ప్రధానంగా ఇబ్బంది పెడుతున్న సమస్య యూరియా. సకాలంలో వర్షాలు కురిసినప్పటికీ, అవసరమైన మేరకు యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్‌కు అవసరమైన మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం వాస్తవాలు వేరేగా ఉంటున్నాయి. యూరియా, ఎరువుల కోసం సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద క్యూలైన్లు, రాత్రి వేళ జాగారాలు కూడా అక్కడక్కడా చోటుచేసుకుంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో యూరియా సరఫరా, తురకపాలెం మరణాలు, ఉల్లి కొనుగోళ్లు వంటి అంశాలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. రైతులకు యూరియా సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 23,592 మెట్రిక్ టన్నుల యూరియా మరో పది రోజుల్లోగా ఏపీకి రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో యూరియా సమస్య లేకుండా చూడాలన్న సీఎం.. ఎవరైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడ రేవుకు వస్తున్న నౌకలో ఏడు రేక్‌ల యూరియాను ఆంధ్రప్రదేశ్



రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా జేపీ నడ్డాను చంద్రబాబు కోరారు. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వచ్చే రబీ సీజన్‌లోనూ రైతుకు యూరియా పంపిణీపై ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎరువులపై రైతులకు భరోసా అందించాలని చంద్రబాబు సూచించారు. మరోవైపు కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లపై సమీక్షించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర 1200 రూపాయలకు తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తగ్గితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందంటూ ఉల్లి రైతులకు ఊరట నిచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు తురకపాలెం వరుస మరణాలపైనా చర్చించిన చంద్రబాబు.. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.

# తినకుండా ఎక్సర్‌సైజ్ చేయాలా..



చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తారు. మహా అయితే నీటిని మాత్రమే తీసుకుంటారు. ఇలా చేయడం మంచిదేనా తెలుసుకోండి. వర్కౌట్ చేయడం మంచిది. కానీ, అది ఎప్పుడు చేయాలి. ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. ఉదయాన్నే ఎక్కువ మంది పరగడపున వర్కౌట్ చేస్తారు. రాత్రి నుంచి ఏం తినకుండా దాదాపు 10 నుంచి 14గంటల తర్వాత వర్కౌట్ చేస్తారు. దీనినే ఫాస్టెడ్ వర్కౌట్ అంటారు. మరికొంతమంది బ్రేక్‌ఫాస్ట్ చేసి వర్కౌట్ చేస్తారు. ఇందులో ఏది మంచిదో తెలుసుకోండి.

ఖాళీ కడుపుతో.. ఏం తినకుండా వర్కౌట్ చేస్తే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ, ఇది శరీరం స్పందించే తీరుపై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా పనిచేస్తుంది.

తినకుండా  వర్కౌట్.. ఏం తినకుండా వర్కౌట్ చేసినప్పుడు ఇన్సులిన్ స్థాయిలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. ఇది మీ బాడీని శక్తి కోసం నిల్వ చేసి కొవ్వుని కరిగించే ప్రయత్నం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. కొన్ని అధ్యయనాలు వర్కౌట్స్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. చాలా మంది బ్రేక్‌ఫాస్ట్ చేయడం కంటే ముందుగానే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తే తేలిగ్గా, ఈజీగా వర్కౌట్ చేయొచ్చు అని అనుకుంటారు.

శక్తి తగ్గుతుంది.. పరగడుపున వర్కౌట్ చేస్తే కొంతమందికి శక్తి తగ్గుతుంది. ఇది వర్కౌట్ సరిగ్గా చేయకుండా అడ్డుకుంటుంది. ఖాళీ కడుపుతో చేస్తే ఎక్కువ ఎఫర్ట్‌తో చేసే వర్కౌట్స్ చేయడం కుదరదు. ఇది మీరు కూడా అనుభవించే ఉంటారు.

కొద్దిగా తిని.. ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం కొంతమంది కి నచ్చొచ్చు. కొంతమందికి నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు మీరు వర్కౌట్‌కి ముందు తేలికపాటి ఫుడ్ తినాలి. అవి నట్స్, గ్రెయిన్స్, ఏవైనా పండ్లు ఇలా తింటే పోషకాలు నిండి మీకు హెల్ప్ అవుతు ంది.

బరువు తగ్గాలను కుంటే.. మీరు బరువు తగ్గాలని వర్కౌట్ చేయాలనుకుంటే తక్కువ ఎఫెక్ట్‌తో ఉన్న వర్కౌట్ చేయండి. అదే విధంగా హైడ్రేటెడ్‌గా ఉండాలి. కాబట్టి, మీరు వర్కౌట్ కి ముందు, చేసేట ప్పుడు, తర్వాత నీరు తాగడం మంచిది.

వర్కౌట్ తర్వాత.. కండరాల బలానికి, గ్లైకోజెన్ నిల్వలు తిరిగి పొందేందుకు ప్రోటీన్, కార్బోహైడ్రే ట్స్ ఎక్కువగా ఉన్న పోషకాహారం తీసుకోండి. బరువు తగ్గడానికి ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం ఒక్కటే మార్గమని, ఇది మీకు ఇబ్బందిగా అనిపిస్తే హాయిగా ఏదైనా తిని వర్కౌట్ చేయడం మంచిది.

## పడుకునే ముందు వాము నీటిని తాగితే...

వాముని చాలా మంది వంటల్లో ఎక్కువగా వాడతారు. కొంతమందికి వీటిలోని గొప్ప గుణాలు తెలుసు కాబట్టి, వీటిని అనేక సమస్యల్ని దూరం చేసేందుకు వాడతారు. వీటిని రోజువారీ మన ఆహారంలో కూడా తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు వాముని తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. మరి ఎలా తీసుకోవాలి, తీసుకుంటే ఏమేం లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోండి.

పంటి నొప్పి.. అదే విధంగా వాము వాటర్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. ఇందుకోసం వాము పొడిని ఆలివ్ ఆయిల్ కొద్దిగా, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే పంటి నొప్పి తగ్గడమే కాకుండా నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. దీంతో పాటు నోటి పరిశుభ్రతలో కూడా హెల్ప్ చేస్తుంది.

పీరియడ్స్ నొప్పి.. అదే విధంగా వాము నీటిని తాగడం వల్ల మహిళలకి పీరియడ్స్ టైమ్‌లో వచ్చే తిమ్మిర్లు, కడుపు నొప్పి దూరమవుతుంది. పొత్తి కడుపు కూడా చాలా వరకూ తగ్గుతుంది. కాబట్టి, ఈ వాటర్‌ని తాగడం మంచిది.

బరువు తగ్గడం.. ఇలా రాత్రి పడుకునే ముందు వాము నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం పొడినైనా వాడొచ్చు. లేదా వాముని డైరెక్ట్‌గా తీసుకోవచ్చు. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచండి. దీనిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు కూడా తగ్గుతారు. రాత్రి పడుకునే ముందు ఇలా



గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. రాత్రి వాముని పడుకునే ముందు తీసుకోవాలి. ఇందు లో ముందుగా వాముని పొడిలా చేయాలి. తర్వాత ఆ వాముని టీ స్పూన్ కంటే కాస్త తక్కువ పరిమాణం లో గోరువెచ్చని నీటిలో కలపాలి.

# లంగ్స్ ప్రాబ్లమ్స్ రాకుండా...

ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి. ఎలాంటి సమస్యలు వస్తాయి. వీటిని ఎలా గుర్తించాలి. ఇలాంటి పూర్తి వివరాలన్నీ డా. శ్రీనివాసన్ (వి. కన్సల్టెంట్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, గ్లెనెగల్స్ హెల్త్ సిటీ) ఏం చెబుతున్నారో చూద్దాం. దీని వల్ల ఊపిరితిత్తులని ముందునుంచి కాపాడుకోవచ్చు.

ఊపిరితిత్తుల పనితీరు.. ఊపిరితీసుకోకుండా బ్రతకడం చాలా కష్టం. ఊపిరి పీల్చుకోవడానికి, వదులడానికి ఊపిరితిత్తులు చాలా ముఖ్యం. అయితే, కొన్ని సమస్యలు ఊపిరితిత్తుల పనితీరుకి అడ్డుపడతాయి. అవి



ఆస్తమా, టీబీ, క్షయ, అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, స్లీప్ ఆప్నియా, న్యూ మోనియా ఇన్‌ఫెక్షన్, శ్వాస ఆడకపోవడం, రెస్ట్ లేకపోవడం, అలసట వంటివి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ అనేది గాలితో వస్తుంది. గాలిని పీలుస్తారు. క్రమంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ పడి న్యూమోనియా వస్తుంది.

ఎప్పుడు సమస్య.. సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధూమపానం, కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అన్ని దేశాల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయి. అయితే, అవగాహన లేకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, వాయు కాలుష్యం, కెమికల్స్, సరిగ్గా లేని వాతావరణంలో ఉండడం,



ధూమానం, వాయుకాలుష్యం , వాతావరణం మార్పుల కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళ్తుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే కెమికల్స్ విషయంలో కొన్ని చట్టాలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి.

ఇంట్లో ఏం చేయొచ్చు.. అదే విధంగా ఇంట్లోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలర్జీ, దుమ్ము, శిలీంధ్రాలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. దోమలు లేకుండా చూసుకోవాలి. వీటికోసం కెమికల్స్ రాసిన లిక్విడ్స్ వాడాల్సిన అవసరం లేదు. నేచురల్‌గా దూరం చేయండి. వీటితో పాటు ఇంట్లోనూ మంచి స్మెల్ రావడం కోసం రకరకాల ఫ్రెషనర్స్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ వాడతారు. ఇవి కూడా నేచురల్‌వి అయితే మంచిది.

ట్రీట్‌మెంట్.. ఈ సమస్యని ముందుగానే గుర్తించాలి. ఎక్కువ రోజులు అయితే, బాడీ మొత్తం ఈ సమస్య పాకుతుంది. అందుకే ముందు నుంచే ఈ సమస్య రాకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పొగత్రాగడం తగ్గించాలి. పొగాకుకి దూరంగా ఉండాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయాలి. బరువు తగ్గించాలి. బరువు పెరగడం స్లీప్ ఆప్నియా కు కారణమవుతుంది. ఏదైనా వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోండి.

కాలుష్యానికి దూరంగా ఉండండి ఇంట్లో అలర్జీలు, దుమ్ము, శిలీంధ్రాల అభివృద్ధిని తగ్గించండి. న్యూమోనియా వ్యాక్సినేషన్ తీసుకోండి. ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ నుండి డిసెంబర్ టైమ్‌లో కచ్చితంగా వ్యాక్సిన్స్ ఇస్తారు. నిపుణుల సలహాతో వీటిని తీసుకోవచ్చు. వీటి కారణంగా ఫ్యూచర్‌లో వచ్చే సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. కాబట్టి, ముందు నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు.







ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి.




# రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%ఽ% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ



# దీపావళి వేడుకల్లోనూ సమంత ఆ వ్యక్తి పక్కనే...

అయితే స్టార్ హీరోయిన్ సమంత పంచుకున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. దర్శకుడు రాజ్ తో కలిసి సమంత దీపావళి పండగను జరుపుకున్నారు. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల పై అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. గత కొన్నాళ్లుగా సమంత రాజ్ రిలేషన్ లో ఉన్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సమంత ఇటీవలే నిర్మాతగా మారింది. రీసెంట్ గానే శుభం అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. తెలుగు ఇండస్ట్రీలో ఒకానొక సమయంలో ఏలింది సమంత.. ఏ స్టార్ హీరో సినిమా చూసినా హీరోయిన్ గా సమంతానే ఉండేది. అయితే గతకొంతకాలంగా సమంత సినిమాలు చేయడం లేదు. మొన్నటివరకు మాయోసైటిస్ తో బాధపడిన సమంత ఇప్పుడు తిరిగి సినిమాల్లో రాణిస్తుంది. ఇదిలా ఉంటే ఈ మధ్య సమంత మరోసారి రిలేషన్ లో ఉంది అంటూ రకరకాల వార్తలు వస్తున్నాయి. త్వరలో సమంత పెళ్లి చేసుకోబోతుందంటూ వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేటింగ్ చేస్తుందని కొద్దిరోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో రాజ్ నిడిమోరు పాపులర్ అయ్యారు.



# రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కల్

టాలీవుడ్ దర్శకుడు మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హార్రర్ కామెడీ జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్ కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపు తోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.



# బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది.

# కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారాఅలీఖాన్

బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో



ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!

ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.




# రాశీకన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదిస్తున్నాడో ఎలుసా..?



తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళ్లుగా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది.

# గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆఫర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,